# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 139 | వరంగల్ | శనివారం, 14 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02





- కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ కు ఆదిత్యం
- వరుస విజయాలతో శ్రేణుల ఉత్సాహం
- మేయర్, చైర్ పర్సన్ పదవులకు 16న ఎన్నికలు
- జోరుగా క్యాంపు రాజకీయాలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** వరుస విజయాలతో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తుంది. మూడు కార్పొరేషన్లు, 66 మున్సిపాలిటీలలో ఆధిక్యం సాధించింది. మరో మూడు నగరపాలికలు, మరికొన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బారాసాకు 13 పురపాలికల్లో మెజార్టీ రాగా.. కరీంనగర్ కార్పొరేషన్ ఒక్కటే బాజాపాకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. 37 మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. మేయర్, చైర్ పర్సన్ పదవులకు ఈనెల 16న ఎన్నికలు జరిగే ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేస్తుంది. నేడు నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రజాపాలనకు ప్రజలు మరోసారి పట్టం కట్టారని మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించామని టిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి ఓట్లు బాగా పెరిగాయని భాజపా అధ్యక్షుడు రామచంద్రరావు తెలిపారు.



## తొర్రూర్‌లో బీఆర్ఎస్ విక్టరీ..

### స్టెప్పులేసిన ఎర్రబెల్లి..!

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తూ బీఆర్ఎస్ స్థానాలు దక్కించుకుంటోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ విజయ ఢంకా మోగించింది. ఇక్కడ ఉన్న 16 వార్డులకు గానూ బీఆర్ఎస్ 9 వార్డులు కైవసం చేసుకుంది. ఈ విజయంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కారులో నిల్చొని డ్యాన్స్ చేశారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకున్నారు.

## జనగామలో విచిత్ర పరిస్థితి

- జిల్లా కేంద్రంలో ఎవరికి ఆధిక్యం ఇవ్వని ఓటరు మహాశయులు
- చైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రలే కీలకం

**పాలకుర్తి వాణి, జనగామ, తొర్రూరు :** జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఈసారి విచిత్ర పరిస్థితి నెలకొంది. ఓటర్లు ఎవరికి స్పష్టమైన ఆదిత్యాన్ని మెజారిటీని ఇవ్వలేదు. దీంతో చైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రులే కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ సిపిఎంతో కలిసి 13 వార్డుల్లో, ఒంటరిగా పోటీ చేసిన బారాస 13 వార్డుల్లో గెలుపొందాయి. ఈసారి భాజపా ఖాతా తెరవలేదు. ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడిలో తీవ్రంగా పోటీ ఉన్న వార్డుల లెక్కింపు కొంతమేర ఆలస్యమైంది. అటు తొర్రూరు మున్సిపల్ ఫలితాల్లో టిఆర్ఎస్ ఆదిత్యం సాధించింది. మొత్తం 16 వార్డుల్లో 9 బారాస కైవసం చేసుకోగా.. ఏడు వార్డుల్లో హస్తం పాగా వేసింది.

పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 14 ఫిబ్రవరి 2026



# నేటి నుండి జాతర బ్రహ్మోత్సవాలు

(కమ్మగాని రమేష్, సీనియర్ జర్నలిస్టు)

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వెలసిన క్షీరగిరి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్ర మందలి లింగము స్వయంభు గ్రామమునకు వెలసి ఉన్నది. పర్వత పైన ఉన్న మునులు తపస్సు చేసిన సిద్ది ప్రదేశము. ఈ క్షేత్రం నుండి ఆలయ గృహాల నుండి ఓంకార ప్రణవనాదం వినిపిస్తుందని భక్తుల విశ్వాసము.

క్షీరగిరి క్షేత్రం జిల్లాలోనే ప్రాముఖ్యత సంతరించుకున్న శివ పంచాయతన క్షేత్రం ఇక్కడ శివుడు సోమేశ్వర స్వామిగా, విష్ణు శ్రీ లక్ష్మీనరసింహస్వామిగా స్వయంభూలుగా రెండు వేరువేరు పర్వత గుహల యందు వెలసి ఉన్నారు. శ్రీ పార్వతి అమ్మవారు, గణపతి, కొండ దివభాగములో చండిక దేవి, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయ స్వామి వెలసి ఉన్నారు. ఈ దివ్య క్షేత్రము నందు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవములు ఐదు రోజులపాటు రంగ రంగ వైభవంగా జరుగుతాయి.

4 వ తేదీన గణపతి పూజ, పుణ్య హావాచనం అంకురూపణ, ధ్వజరరణం, తో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 15 న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 16న రథోత్సవము, బండ్లు తిరుగుట, 17న డోలహారము, వసంతోత్సవం , పుష్పయాగము, పల్లకి సేవ,



18న అగ్నిగుండం కార్యక్రమంలో జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## జాతరకు అన్ని ఏర్పాట్లు

**లక్ష్మి ప్రసన్న, ఈఓ, దేవస్థానం**



పుణ్యక్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు ఐదు రోజులపాటు నిర్వహించే జాతర బ్రహ్మోత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాము. బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని తెలిపారు.







పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో

# పిచ్చిమొక్కలు

## పట్టింపులేని పాలకులు, అధికారులు

(ధీరావత్ శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్టు)

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పిచ్చి మొక్కలు భారీగా పెరిగాయి. కొన్ని నెలలుగా వాటిని శుభ్రం చేసి తొలగించకపోవడంతో భవంతులను సైతం అల్లుకుంటున్నాయి. దట్టంగా పొదులుగా కూడా ఏర్పాటు చేసుకున్నాయి. ఆయా పిచ్చి మొక్కలలో విష కీటకాలు, జంతువులు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో సిబ్బంది, అధికారులు విధులకు రావడానికి జంకుతున్నారు. వెంటనే తొలగించాలని కోరుతున్నారు. మరోపక్క ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులు సైతం ఆసుపత్రి ఇలా పిచ్చి మొక్కలతో ఉండటం ఏంటని గుసగుసలాడుతున్నారు. మార్చురీ భవనంతో పాటు పిచ్చి మొక్కలతో ఆసుపత్రి ప్రాంగణం గందరగోళంగా ఉందని వాపోతున్నారు. వెంటనే శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై సర్పంచి విజయ నాగన్న గౌడ్ ను వివరణ కోరగా ఆస్పత్రి అధికారులు, సిబ్బందితో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల హాజరుపై నియంత్రణ చేపడుతామని తెలిపారు.







## ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశం

పాలకుర్తిలోని విస్నూర్ రోడ్ లో ఓంసార్ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్, ఫార్మాసిస్ట్ కావలెను.

అర్హత ఉన్నావారు ఓంసార్ హాస్పిటల్ పాలకుర్తి నందు సంప్రదించగలరు.

కాంటాక్ట్ : 8374931595,
79810 99154


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341